
# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 17.12.2024 | 24 క్యారెట్లు 79,668.00 | కిలో వెండి 99,896.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:55






Best wishes From

KEERTHI MEDIA HOUSE

KEERTHI ADS

విశాల భారతి తెలుగు దిన పత్రిక

VB NEWS

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 17.12.2024

24 క్యారెట్లు 79,668.00 | కిలో వెండి 99,896.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:55

www.vishalabharati.com


## మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్‌కు నమ్మకం లేదు

### అందుకే అసెంబ్లీకి వస్తలేడు



- ఐదుగురు ఉన్నప్పుడు కూడా భట్టి రోజూ సభకొచ్చారు
- 38 మంది ఉన్న కేసీఆర్ ఎందుకు రావట్లేదు
- కేటీఆర్, హరీష్, కవితను మేము పట్టించుకోం
- డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ, 7 ఎంపీ సీట్లు పెరుగుతయ్
- పాలమూరు నుంచి శ్రీహరికి మంత్రి పదవి పక్కా
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

..మిగతా 3 లో




# కేటీఆర్ అరెస్టుకు సర్వం సిద్ధం..

- విచారణకు గవర్నర్ అనుమతిచ్చారు
- అరెస్టుపై నేను ఇప్పుడేమీ మాట్లాడను
- ఏసీబీకి సీఎస్ లేఖ పంపుతారు
- ఈ–కార్ రేస్‌లో అవినీతిపై కేబినెట్‌లో చర్చించాం
- చట్టం తన పని తాను చేసుకుపోతుంది
- అవినీతిని ప్రజల ముందుంచడమే మా పని
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

*"బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అరెస్ట్‌కు సర్వం సిద్ధమైందా..? రెండు మూడు రోజుల్లో ఆయనను అరెస్టు చేసి విచారించేందుకు ఏసీబీ ప్రయత్నాలు మొదలుపెట్టిందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ–కార్ రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతించారని, అయితే ఈ వ్యవహారంలో కేటీఆర్ అరెస్ట్‌పై తానేమీ మాట్లాడనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చట్టం మాత్రం తన పని తాను చేసుకుపోతుందన్నారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... విచారణకు గవర్నర్ అనుమతించిన విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి... ఏసీబీకి తెలియజేస్తారన్నారు. ఈకార్ రేసింగ్‌లో చట్ట ప్రకారమే ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. గవర్నర్ అనుమతించడంపై కేబినెట్‌లో చర్చించినట్లు చెప్పారు. ఫార్ములా ఈరేసులో జరిగిన దోపిడీపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించిందన్నారు. అయితే ఈ కేసులో ఎవరి అరెస్ట్ గురించి తాను చెప్పబోనన్నారు. ఈరేస్ అంశంలో అర్వింద్ కుమార్‌పై కేసుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని




..మిగతా 3 లో



## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

- 25వ తేదీ వరకు నిర్వహణ
- ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్
- షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

4 లో



## హైదరాబాద్ గజ గజ

- భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్ర వ్యాప్తంగా పంజా విసురుతున్న చలి
- మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి

4 లో

## అసెంబ్లీలో ఆంక్షలు..

- మాజీ ప్రజాప్రతినిధులకు నో ఎంట్రీ
- వీడియోలు తీయొద్దని మీడియాకు ఆదేశాలు

4 లో



## కొత్త రేషన్ కార్డులొస్తున్నాయ్..

- సంక్రాంతి తర్వాత పంపిణీ
- రాష్ట్ర కేబినెట్‌కీలక నిర్ణయం
- పదేళ్లుగా ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలు
- ప్రజాపాలనలో భారీ సంఖ్యలో దరఖాస్తులు
- ఆదాయ పరిమితిపై ఇప్పటికే చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కొత్త రేషన్ కార్డుల జారీపై కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని కేబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని

..మిగతా 3 లో

## బీజేపీ బాస్ ఈటల..!

- బీసీ నేతకే రాష్ట్ర పగ్గాలు
- ఓసీలకు ఈసారి నో చాన్స్
- ఇప్పటికే నిర్ణయానికొచ్చిన హైకమాండ్
- నెలాఖరుకు పూర్తికానున్న పార్టీ సంస్థాగత ఎన్నికలు
- ఆ వెంటనే అధ్యక్షుడిపై అధికారిక ప్రకటన
- తమకే ఇవ్వాలంటున్న డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్
- తాను రేసులో లేనన్న బండి సంజయ్
- ప్రముఖంగా వినిపిస్తున్న ఈటల పేరు



తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ దాదాపు పదేళ్లుగా తీవ్రంగా శ్రమిస్తోంది. కర్నాటక తర్వాత ఆ పార్టీకి మంచి పట్టున్న దక్షిణాది రాష్ట్రం తెలంగాణ మాత్రమే. అందుకే ఇక్కడ కొంచెం కష్టపడితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని బీజేపీ హైకమాండ్ భావిస్తోంది. అయితే సరైన నేతలు లేకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపం ఆ పార్టీకి పెద్ద శాపంగా మారాయి. అందుకే ఈసారి దమ్మున్న ఓ నేతను అధ్యక్షుడిగా కూర్చోబెట్టి పార్టీని ఆధికారంలోకి తీసుకొచ్చే బాధ్యతలను అప్పగించాలని యోచిస్తోంది. ఈ రేసులో ఈటల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో అధికారం కోసం బీజేపీ చాలాకాలంగా ప్రయత్నిస్తోంది. వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ పార్టీ గెలుస్తుందని భావించారు. అందుకు తగ్గట్టుగానే బీజేపీ కూడా దూకుడు ప్రదర్శించేది. ముఖ్యంగా బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సమర్థంగా ఎదుర్కొన్నారనే పేరుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. అయితే నేతల మధ్య అనైక్యత బండి సంజయ్ ను పదవి నుంచి తప్పించేలా చేసింది. చాలా మంది నేతలు ఆయనపై అధిష్టానానికి ఫిర్యాదు చేయడంతో మళ్లీ కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది హైకమాండ్. కిషన్ రెడ్డి అధ్యక్షుడు కావడం కొత్తకాదు. అయితే ఆయన కేంద్రమంత్రిగా ఉండడంతో రాష్ట్రంపై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోతున్నారు. అలాగని వేరేవాళ్లకు

..మిగతా 3 లో

## కవితకు ఆ హక్కు లేదు..

- తెలంగాణ తల్లిని మొదట ఆవిష్కరించింది మేమే
- బడుగు, బలహీన, సబ్బండ వర్గాల తల్లి ప్రతిరూపంగా ఏర్పడ్డది
- ఆ తర్వాతే బీఆర్ఎస్ తెలంగాణ తల్లిని ఆవిష్కరించింది
- పదేళ్లలో ఎందుకు అధికారిక హోదా, గౌరవం ఇవ్వలేదు
- కాంగ్రెస్ నేత విజయశాంతి సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి రూపం మార్పుపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. తాజాగా ఈ అంశంపై కాంగ్రెస్ నేత విజయశాంతి కీలక వ్యాఖ్యలు



..మిగతా 3 లో

## హరీష్ రావు VS సీతక్క

- సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై సభలో వాగ్వాదం

..మిగతా 3 లో

## అప్పులపై తప్పుదోవ పట్టిస్తున్నారు

- రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలే
- ఆర్బీఐ నివేదికలోనే తేటతెల్లమైంది
- లగచర్ల ఘటనపై ప్రత్యేక చర్చ జరపాలి
- భూములు ఇవ్వకపోతే అరెస్టు చేస్తారా..?
- సర్కారుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) ఆరోపించారు. ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు ఆర్బీఐ నివేదికలో తేటతెల్లమైందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం, 17.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కేటీఆర్ అరెస్టుకు సర్వం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. కానీ అవినీతిని మాత్రం ప్రజల ముందు ఉంచుతున్నామన్నారు.

**నేడు ఏసీబీకి సీఎస్ లేఖ**

ఈకార్ రేస్‌పై రేపు ఏసీబీకి సీఎస్ లేఖ రాసే అవకాశముంది. ఏసీబీకి వెంటనే లేఖ రాయాలని సీఎస్‌కు తెలంగాణ కేబినెట్ ఆదేశించింది. ఈరేసింగ్ ఏజెన్సీ, నిర్వాహకులకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశముంది. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం దాదాపు 5 గంటలకు పైగా సాగింది.



# హరీష్ రావు vs సీతక్క

- సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై సభలో వాగ్వాదం
- ఏడాది కాలంగా రూ.691 కోట్ల బిల్లులు పెండింగ్
- ఎప్పటిలోగా చెల్లిస్తారన్న హరీష్ రావు
- పదేళ్ల పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం
- గత ప్రభుత్వం ఎందుకు చెల్లించలేదో చెప్పాలి
- ఆర్థిక మంత్రిగా హరీశ్‌రావుకు తెలియదా
- హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అసెంబ్లీలో సోమవారం నాడు బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హరీష్‌రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సీతక్క సమాధానమిస్తూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలన పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. దీంతో హరీష్ రావు వర్సెస్ సీతక్క వాదనలతో అసెంబ్లీ దద్దరిల్లింది.
సర్పంచ్‌లకు చెల్లించాల్సిన రూ.691 కోట్లు గత ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు. నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తే ఎక్కడికక్కడ సర్పంచ్ లను అరెస్టు చేశారని తెలిపారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించింది బడా కాంట్రాక్టర్లకు అన్నారు. బడా కాంట్రాక్టర్లకు రూ. 1200 కోట్లు.. చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు మాత్రం ఒక్క పైసా కూడా అందలేదని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు ముందు పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, ఎప్పుడు క్లియర్ చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.
అనంతరం హరీష్ రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో పంచాయతీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. 2014 నుంచి సర్పంచ్ ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, గత ప్రభుత్వం ఆ బిల్లులు ఎందుకు చెల్లించలేకపోయిందో సమాధానం చెప్పాలన్నారు. సర్పంచ్ బిల్లుల గురించి అప్పట్లో ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్ రావుకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ రోజు తమకేమీ తెలియనట్లు బీఆర్ఎస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకపోవడంతో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఎదురుదాడికి దిగారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ల పెండింగ్ బిల్లులపై మంత్రి సీతక్క సరైన సమాధానం చెప్పలేదని బీఆర్ ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. వాకౌట్ అనంతరం తిరిగి అసెంబ్లీకి చేరుకున్న బీఆర్ఎస్ నేతలు ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు.

# బీజేపీ బాస్ ఈటల..!

మొదటిపేజీ తరువాయి



ఆ బాధ్యతలు అప్పగిస్తే నేతల మధ్య పొసగట్లేదు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. దీన్ని పరిష్కరించడం అధిష్టానానికి పెద్ద సవాల్ గా మారింది. అయితే ఇకపై ఏమాత్రం ఆలస్యం చేయకూడదని.. వీలైనంత త్వరగా అధ్యక్షుడిని నియమించాలని హైకమాండ్ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. త్వరలో జిల్లాల అధ్యక్షుల ఎన్నిక జరగనుంది. ఆ వెంటనే కొత్త అధ్యక్షుడిని నియమించనుంది.
బీజేపీ అధ్యక్షుడిగా బీసీని నియమించాలని హైకమాండ్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అందులోనే ఎంపీగా ఉన్న వ్యక్తికి ఈ బాధ్యతలు ఇవ్వడం ద్వారా ఇటు రాష్ట్రం, అటు కేంద్రం మధ్య సమన్వయం సులువుగా ఉంటుందని భావిస్తోంది. అందుకే ఈటల రాజేందర్ కు ఈ బాధ్యతలు అప్పగించేందుకు హైకమాండ్ దాదాపు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ధర్మపురి అర్వింద్ కూడా అధ్యక్ష బాధ్యతలు కావాలని ఆశిస్తున్నారు. అంతేకాదు.. డీకే అరుణ, రఘునందన్ రావు కూడా ఆశలు పెట్టుకున్నా.. ఓసీకి పగ్గాలు ఇచ్చే అవకాశం లేదని సమాచారం. అందుకే ఈటల రాజేందర్ కు పార్టీ పగ్గాలు ఇవ్వబోవడం దాదాపు ఖాయమైందని తెలుస్తోంది.

# అప్పులపై తప్పుదోవ పట్టిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి



అప్పులపై వాస్తవాలను సరి చేసుకుంటే ఇబ్బందేమీ లేదన్నారు. గతంలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి నోటీసులిస్తే అప్పటి స్పీకర్ చర్చకు అనుమతి ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. "ఎమ్మెల్యే ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. ప్రభుత్వ కార్యక్రమాలకు కాంగ్రెస్ ఇంఛార్జ్‌లను పిలుస్తున్నారు.. మా ఎమ్మెల్యేలను పిలవడం లేదు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రత్యేక చర్చ జరపాలని స్పీకర్‌ను కోరాం. 'మా భూమి మేము ఇవ్వం' అన్న పాపానికి లగచర్ల రైతులను జైల్లో పెట్టారు. భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా? జైల్లో రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతుల బాధలు సమస్యలు కావా? అక్కడి రైతులు ఇబ్బంది పడుతుంటే పర్యాటకంపై చర్చ అవసరమా? సీఎం దిల్లీ పర్యటనకు వెళ్తున్నారు.. ఒక్కపైసా తేలేదు. ప్రశ్నించిన వారిని జైలుకు పంపుతున్నారు. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా రేవంత్ రెడ్డి పారిపోయారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం కాదు.. అరాచక ప్రభుత్వం. కొడంగల్ ప్రజల తరఫున భారాస, కేసీఆర్ ఉన్నారు. రైతుల తరఫున మేం పోరాటం చేస్తాం" అని కేటీఆర్ తెలిపారు.

# మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్‌కు నమ్మకం లేదు

- అందుకే అసెంబ్లీకి వస్తలేడు
- ఐదుగురు ఉన్నప్పుడు కూడా భట్టి రోజూ సభకొచ్చారు
- 38 మంది ఉన్న కేసీఆర్ ఎందుకు రావట్లేదు
- కేటీఆర్, హరీష్, కవితను మేము పట్టించుకోం
- డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ, 7 ఎంపీ సీట్లు పెరుగుతయ్
- పాలమూరు నుంచి శ్రీహరికి మంత్రి పదవి పక్కా
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌అసెంబ్లీకి రాకపోవడానికి బలమైన కారణం ఉందా..? తమ పార్టీ భవిష్యత్తుపై కేసీఆర్ ఆందోళన చెందుతున్నారా..? కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదనే దానిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు.

**పెరగనున్న అసెంబ్లీ, ఎంపీ సీట్లు..**

డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నామని ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అధీర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బడ్జెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరూ చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్డు ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.



# సంక్షేమ హాస్టళ్లలో ముమ్మర తనిఖీలు

- కొత్త మెనూ పాటించని వారిపై చర్యలు
- భువనగిరి హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- మెనూ పాటించడం లేదని కేర్ టేకర్ సస్పెండ్
- ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:




రెండు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సంక్షేమ హాస్టళ్లను సందర్శించి కొత్త మెనూ ప్రారంభించిన సంగతి తెలిసిందే. నాణ్యమైన ఆహారం అందించాలని, అధికారులు నిరంతరం సందర్శించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ హాస్టల్‌ను కలెక్టర్ హనుమంతరావు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిన్న హాస్టల్‌ను సందర్శించిన ఆయన వంటగదిలో ఆహార పదార్థాలు, కూరగాయలు తనిఖీ చేశారు. శుచి, శుభ్రత, ఉండేలా నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందివ్వాలని హాస్టల్ నిర్వాహకులకు ఆదేశించారు. అయితే 24 గంటలు గడవక ముందే ఈరోజు హాస్టల్ నిర్వాహకులు ఆహారంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఇవాళ మరోసారి తనిఖీకి వచ్చిన కలెక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేర్ టేకర్ రమేష్‌ను అక్కడికక్కడే సస్పెండ్ చేశారు. ప్రిన్సిపల్‌కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. మధ్యాహ్న భోజనంలో కొత్త మెనూ పాటించడం లేదని కలెక్టర్ గుర్తించారు. విద్యార్థులకి పెట్టే గుడ్లు సరిగా లేకపోవడం, విద్యార్థుల చేత పనిచేయించడం, పెరుగుకు బదులు మజ్జిగ సరఫరా చేయడం, డైనింగ్ హాల్‌లో కొత్త మెనూ బోర్డు ఏర్పాటు చేయకపోవడం, డైనింగ్ హాల్ శుభ్రం లేకపోవడాన్ని కలెక్టర్ గుర్తించారు. నిన్న విద్యార్థులకు పెరుగు వడ్డించగా.. ఈరోజు మజ్జిగగా ఎలా మారిందంటూ రమేష్‌ను నిలదీశారు. మెనూ ఏంటని అడగడగా సరిగా నీళ్లు నమిలారు. అధికారులు వరుస తనిఖీలు చేస్తున్నా నిర్వాహకులు అలసత్వం ప్రదర్శించడంపై మండిపడ్డారు. బాధ్యుడైన కేర్ టేకర్ రమేష్‌ను సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేశారు.




# కొత్త రేషన్ కార్డులొస్తున్నాయ్..

మొదటిపేజీ తరువాయి

సర్కారు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రేషన్ కార్డు అర్హతలు, విధివిధానాలు, వార్షిక ఆదాయ పరిమితిపై మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే చర్చించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలు రేషన్‌కార్డుతో ముడిపడి ఉన్నవే. తెల్ల రేషన్‌కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు పొందడానికి అర్హులు అవుతారు. దీంతో చాలా మంది రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు.. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంపై దృష్టి పెట్టలేదు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించి అప్లికేషన్లు ఆహ్వానించింది. దీంతో అప్పట్లో పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. అయితే, 2021 నాటికి కొందరికి మాత్రం ఆహార భద్రత కార్డులు మంజూరు చేసింది. ఆ తర్వాత పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. కుటుంబాలు, కుటుంబ సభ్యులు పెరుగుతున్నా.. కార్డులు జారీ చేయలేదు. చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించారే కానీ కొత్తగా వారిని చేర్చలేదు. దీంతో పలు సంక్షేమ పథకాల విషయంలో అర్హులైన అనేక మందికి లబ్ధి చేకూరలేదు.
ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం డిసెంబర్ 28, 2023 నుంచి జనవరి 6, 2024 మధ్య అప్లికేషన్లను స్వీకరించింది. అయితే ఆరు గ్యారంటీల కంటే కూడా రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో రేషన్ కార్డుల జారీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఆరు గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకోవడంతో ప్రజల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్న డిమాండ్ పెరగడంతో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులను ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ కార్డుల పంపిణీకి కేబినెట్ కూడా నిర్ణయం తీసుకుంది.

# కవితకు ఆ హక్కు లేదు..

మొదటిపేజీ తరువాయి



చేశారు. 2007లో తల్లి తెలంగాణ పార్టీ మొదటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని గుర్తు చేశారు. నాడు తల్లి తెలంగాణ పార్టీ కార్యాచరణల ... బడుగు, బలహీన, సబ్బండ వర్గాల తల్లి ప్రతిరూపంగా బీఎస్ రాములు చిత్రీకరణతో ఏర్పడ్డది అని గుర్తు చేశారు. అనంతరం కొంత కాలానికి బీఆర్ఎస్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని చెప్పుకొచ్చారు. కానీ ఆ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా విగ్రహానికి అధికారిక హోదా, గౌరవం ఇవ్వలేదని విమర్శలు గుప్పించారు. ఈమేరకు ఆమె 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.

**విగ్రహ రూపాన్ని మొదట మార్చింది బీఆర్ఎస్**

అప్పటికి నాటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన బహుశా జరగలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత విజయశాంతి మండిపడ్డారు. తదనంతరం బీఆర్ఎస్ వారి ఆఫీస్‌ల ఒక తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేసిన్రు అని చెప్పుకొచ్చారు. కానీ వారు అధికారంలో ఉన్న 10 సంవత్సరాలల్లో ఏనాడూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుగా తెలంగాణ తల్లి రూపానికి ఒక అధికార పూర్వక హోదా, గౌరవం, ప్రభుత్వ నిర్దేశ విధానాలు కల్పించలేదు అని విజయశాంతి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీ ఆవిష్కరించిన తెలంగాణ తల్లి రూపం మార్పుపై ఆ పార్టీ కొట్లాడితే..... ఆ హక్కు వారికి ఎక్కడున్నది? తల్లి తెలంగాణ విగ్రహ రూపాన్ని బీఆర్ఎస్ మార్చిందని నాటి మన తెలంగాణ ఉద్యమకారులు కూడా కొట్లాడవచ్చు అని చెప్పుకొచ్చారు.

**బోనాలు, బతుకమ్మ సంస్కృతి నిలిచే ఉంటవి**

మన బోనాలు, బతుకమ్మ సంస్కృతి తరతరాలుగా నిలిచే ఉన్నవి...ఉంటవి. అందుకు రాజకీయ పార్టీల ప్రయోజనార్థ ప్రమేయం ఎన్నడు ఒక ఆవశ్యకత కాదు అని విజయశాంతి అభిప్రాయపడ్డారు. పానమెత్తుగా ప్రజలు కాపాడుకుంటూనే బతుకుతారు... బతికించుకుంటారు ఎప్పటికీ అని విజయశాంతి తన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
17.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అసెంబ్లీలో ఆంక్షలు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీలో పలు ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజా ప్రతినిధులకు అనుమతిని నిరాకరించారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలకు ఇన్నర్ లాబీలోకి అనుమతి లేదంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మీడియాపై కూడా పలు ఆంక్షలు విధించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఎటువంటి వీడియోలు తీయొద్దు అని ఆదేశాలు జారీ చేశారు. కాగా అసెంబ్లీలో ఆంక్షలు పెట్టడంపై మాజీ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ చరిత్రలో తొలిసారి మాజీ ప్రజాప్రతినిధులకు ఇన్నర్ లాబీల్లోకి నో ఎంట్రీ బోర్డులు పెట్టారని మండిపడుతున్నారు.



# కాంగ్రెస్ ఏడాది పాలనలో తిట్లు, ఒట్లు, నోట్లు, కొట్లు

- హామీల అమలులో రేవంత్ రెడ్డి ది హిట్ వికెట్
- మాజీ మంత్రి హరీష్ రావు
- క్రికెట్ ట్రోఫీ విజేతలకు బహుమతులు అందజేత

**పటాన్ చెరు,విశాలభారతి:**

తిట్లు, ఒట్లు, నోట్లు, కొట్లు గా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం సాయంత్రం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కెసిఆర్ ట్రోఫీ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాలకు తిట్లు, ప్రజలకు కొట్లు, దేవుళ్ల మీద ఒట్లు, తనకు తన వారికి అక్రమంగా సంపాదించిన దోపిడీ సొమ్ము నోట్లు అని పేర్కొన్నారు. 6 గ్యారంటీల హామీల అమలులో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. క్రికెట్ ఆటలో హిట్ వికెట్ ఎలాగో, ఏడాది పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పరిస్థితి అలానే ఉందని ఎద్దేవా చేశారు. ఏడాది పాలలో పేద ప్రజల కోసం ఒక్క ఇల్లు కట్టని కాంగ్రెస్ ప్రభుత్వం, హైడ్రా పేరుతో నిరుపేదల ఇల్లు కూలుస్తూ దుర్మార్గ పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలపై..ప్రజలపై దాడులు చేస్తూ..అక్రమ కేసులు బనయిస్తున్నారని విమర్శించారు. చివరకు దేవుళ్ళను సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ క్రికెట్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాణిక్ యాదవ్ ను హరీష్ రావు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, సోమిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తొంట అంజయ్య యాదవ్, గడిల శ్రీకాంత్ గౌడ్, మెరాజ్ ఖాన్, శ్రీధర్ చారి, కృష్ణ కాంత్, వాల్లెశెట్టి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.







# గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సోమవారం ప్రమాణ2025 సచివాలయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. గీతంలో ప్రతియేటా సాంకేతికసాహిత్యనిర్వహణల మేలుకలయికగా నిర్వహించే మూడు రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రమాణ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ, నూతన సాంకేతికత మేళవింపుతో కార్యక్రమాలను ఎంపిక చేసి, ఇతర కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా వాటిని రూపొందించమని సూచించారు. రోబోటిక్స్, ఈయంత్ర, హ్యాకథాన్, డిజైన్ పోటీలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలను అత్యాధునిక సాంకేతికతతో ఉండేలా చూడాలన్నారు. ప్రచారం విద్యార్థులను ఆకర్షిస్తుందని ఎక్కువ మంది పాల్గొంటేనే మన ఉత్సవ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందని చెప్పారు. గీతం, హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్దయెత్తున పాల్గొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ సూచించారు. గత ఉత్సవాల కంటే ఈ ఏడాది ప్రమాణ2025 మేటిగా ఉండేలా తీర్చిదిద్దమని ప్రమాణ నిర్వాహకుడు డాక్టర్ పి.త్రినాథరావు సలహా ఇచ్చారు. గీతం బీస్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ప్రమాణ 2025 కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని, విజయవంతం కావాలని అభిలషించారు.



# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**నేరేడుచర్ల విశాల భారతి.**

- భక్తులతో కిక్కిరిసిపోయిన కోదండ రామాలయం.

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ధనుర్మాస ప్రారంభ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మొలుగు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పూజారులు ఉపేంద్ర శర్మ, వెంకటరమణ శర్మ లు ప్రత్యేక పూజలు చేసి, తిరుప్పావై సేవాకాలాన్ని నిర్వహించారు.

వేకువ జామున మహిళలు, భక్తులు శ్రీ కోదండ రామాలయానికి పూజా సామాగ్రితో చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించి,ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు, ఎస్ ఐ రవీందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగ మాధవరావు, ఉప్పల కృపాకర్, మురారి శెట్టి రమేష్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి,గొళ్ల సుధాకర్, భువనగిరి అంజయ్య, మా శెట్టి సైదయ్య, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కొణతం వెంకటరెడ్డి, యర్రంశెట్టి సత్యనారాయణ, నాగండ్ల వెంకటేశ్వరరావు, సైదాచారి, జగిని సురేష్, మా శెట్టి మోహన్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అవస్థలు

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్ లోని రంగానాయకుల గుట్టలో పర్యటించి బస్తీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు రంగనాయకుల గుట్ట పరిసర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో స్ట్రీట్ లైట్స్ సదుపాయం లేకపోవడంతో బస్తీ వాసులు రాత్రివేళలా బయటకు రావటానికి భయబ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేవలం అధికారుల మరియు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రజలు అవస్థలు పడుతున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరకాలం గడిచినప్పటికీ సంవత్సరకాలంగా ఇంతవరకి ఒక్క నూతన స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వలేదని. నూతన స్వీట్ లైట్స్ ఇవ్వకపోగా ఉన్న టెక్నీషియన్స్ కు సరైన సమయంలో వేతనాలు చెల్లించకపోవడంతో వారు విధులు కూడా నిర్వహించడం లేదని దీంతో డివిజన్లో ఎక్కడ చూసినా చీకట్లతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని వారు తెలిపారు. కావున ప్రభుత్వం సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వీలైనంత త్వరగా నూతన స్ట్రీట్ లైట్స్ తో పాటు టెక్నీషియన్స్ కు సరైన సమయంలో వేతనాలు చెల్లిస్తూ ప్రజలను కారు చీకట్ల నుండి విముక్తిల్ని చైయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగనాయకుల గుట్ట బిజెపి సీనియర్ నాయకులు మొగులయ్య గారు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

- 25వ తేదీ వరకు నిర్వహణ
- ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్
- షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు సోమవారం నాడు విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసింది.

### ఇంటర్ ఫస్టియర్ టైమ్ టేబుల్

**మార్చి 5, 2025(బుధవారం)- సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1**

**మార్చి 7, 2025(శుక్రవారం)- ఇంగ్లీష్ పేపర్-1**

**మార్చి 11, 2025(మంగళవారం) -మ్యాథ్స్ పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1**

**మార్చి 13, 2025(గురువారం)-మ్యాథ్స్ పేపర్-1బి, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1**

**మార్చి 17, 2025 (సోమవారం) -ఫిజిక్స్ పేపర్-1, ఎనకామిక్స్ పేపర్-1**

**మార్చి 19, 2025(బుధవారం) -కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1**

**మార్చి 21,2025(శుక్రవారం)-పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్ పేపర్-1(బైపీసీ విద్యార్థులకు)**

**మార్చి 24, 2025(సోమవారం)-మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జాగ్రఫీ పేపర్ -1**

### ఇంటర్ సెకండియర్ టైమ్ టేబుల్

**మార్చి 6 , 2025(గురువారం)- సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2**

**మార్చి 10, 2025(సోమవారం)- ఇంగ్లీష్ పేపర్-2**

**మార్చి 12, 2025(బుధవారం) -మ్యాథ్స్ పేపర్-2ఏ, బోటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2**

**మార్చి 15, 2025(శనివారం)-మ్యాథ్స్ పేపర్-2బి, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2**

**మార్చి 18, 2025 (మంగళవారం) -ఫిజిక్స్ పేపర్-2, ఎనకామిక్స్ పేపర్-2**

**మార్చి 20, 2025(గురువారం) -కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2**

**మార్చి 22,2025(శనివారం)-పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్ పేపర్-2(బైపీసీ విద్యార్థులకు)**

**మార్చి 25, 2025(మంగళవారం)-మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2, జాగ్రఫీ పేపర్ -2**

**ఈ తేదీల్లోనే ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. ఒకేషనల్ పరీక్షల టైమ్ టేబుల్ ను విడిగా విడుదల చేయనున్నట్లు తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించింది.**

# హైదరాబాద్ గజ గజ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంపై చలి పంజా విసురుతోంది. రెండు మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా తగ్గిపోతున్నాయి. చలికి జనం గజ గజ వణుకుతున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నాడు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. మౌలాలి, హెచ్‌సీయూ ప్రాంతాల్లో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2 డిగ్రీలు, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడ్‌పల్లిలో 9.9, కుత్బుల్లాపూర్ 10.2, మచ్చబొల్లారంలో 10.2, శివరాంపల్లిలో 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్ నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ 13.3, హయత్ నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శనగర్ 13.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు కనిష్ఠస్థాయికి పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. తిరుమలగిరిలో 13.6, చర్లపల్లిలో 13.6 డిగ్రీలు నమోదయ్యాయి. (Telangana news). తాంద్ర(నిర్మల్)లో 6.3 డిగ్రీలు, పోచర(ఆదిలాబాద్) 6.4, జైనథ్(ఆదిలాబాద్) 6.5, అర్లి(టి)(ఆదిలాబాద్) 6.6, చాప్రాల్(ఆదిలాబాద్) 6.6, సత్వార్(సంగారెడ్డి) 6.6, బంట్వారం(వికారాబాద్)6.7, న్యాల్కల్(సంగారెడ్డి) 6.7, ఎలిమినేడు(రంగారెడ్డి) 6.7, సిర్పూర్(యూ)(ఆసిఫాబాద్) 6.7, చందనవల్లి(రంగారెడ్డి) 6.7, కోహిర్(సంగారెడ్డి) 6.7, మర్పల్లి(వికారాబాద్) 6.8, నగరం(టి)(వికారాబాద్) 6.8, మన్నెగూడ(వికారాబాద్) 6.8, నల్లవెల్లి(సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట(సిద్దిపేట) 6.9, జహీరాబాద్(సంగారెడ్డి) 6.9, మెనూర్(కామారెడ్డి) 6.9, రాఘవపేట(జగిత్యాల) 7.3, కెరమెరి(ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
17.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## దమ్మున్నోడు ఒక్కడూ లేడు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో గందరగోళం చోటుచేసుకుంది. మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్‌ల ప్రసంగాలపై మైనార్టీ నేతలు అభ్యంతరం తెలిపారు. మైనార్టీలు కాంగ్రెస్‌లో ఉంటూనే ఎంఐఎంకు ఓటేస్తారని వీహెచ్, అంజన్ కుమార్‌లు అన్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మైనార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తనకు మంత్రి ఇవ్వాల్సిందేనని అంజన్ కుమార్ యాదవ్ మనసులోని మాటను బయటపెట్టారు.
దీనిపై పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశం మొత్తం గందరగోళంగా మారింది.
ఈ పరిణామాలతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## మహిళల ఆరోగ్యంపై అవగాహన

- **హోలీ మేరి కళాశాల డైరెక్టర్ ప్రీతి రెడ్డి.**

**విశాలభారతి,కీసర :** అంకిరెడ్డి పల్లీ జ్యోతిబా పూలే బాలికల గురుకుల విద్యాలయాలో సోమవారం హోలీ మేరీ విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ అరి మంద విజయ శారదా రెడ్డి,డైరెక్టర్ అరి మంద ప్రీతి రెడ్డిలు మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వైద్య కళాశాలకు చెందిన నిపుణుల చేత జ్యోతి బా పులే గురుకుల విద్యాలయాలో బాలికలకు శానిటరీ ఫ్యాడ్స్,సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.సానిటరీ ప్యాడ్స్ వాడకం వాటి ఉపయోగం గురించి ,మహిళలను ఎంతగానో బాధిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ ను ఏ విధంగా అధి గమించాలో నిపుణుల ఆధ్వర్యంలో వివరించారు.ఈ సంధర్బంగా డైరెక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో ఇలాంటి కార్యక్రమాలు చాలా వరకు చేశాము అని అన్నారు. సోమవారం జ్యోతి బా పులే గురుకుల విద్యాలయాలో చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థినులు తెలియని విషయాలు చాలా వరకు తెలుసుకున్నామని సంతోషం వ్యక్త పరిచారు అని అన్నారు.అనంతరం విద్యార్థినులకు ఉచితంగా హోలీ మేరి కలశాల నుండి సానిటరీ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద అంబర్పేట్ లో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**పెద్ద అంబర్ పేట్ ,విశాలభారతి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కోసం చేపట్టిన సర్వే పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో శరవేగంగా కొనసాగుతుంది.సోమవారం శాంతినగర్ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును హౌసింగ్ డీఈ. సిహెచ్. సంపత్ కుమార్, ఆర్.ఐ. వి హరికుమార్, పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని హౌసింగ్ డీఈ. సిహెచ్. సంపత్ కుమార్ తనిఖీ చేశారు. ఆయన స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్ళను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని సిబ్బందిని అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని హౌసింగ్ డీఈ. సిహెచ్. సంపత్ కుమార్ సూచించారు. ఆర్ఐ వి. హరి కుమార్ మాట్లాడుతూ..ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేయాలనే లక్ష్యంతో సర్వే జరుగుతుందన్నారు. సర్వే చేయడానికి వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలను అందించి సహకరించాలని హరికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ. సిహెచ్.సంపత్ కుమార్ తో పాటు ఆర్ఐ వి. హరి కుమార్, హౌసింగ్ ఏఈ. సిహెచ్ వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ సౌజన్య, మరియా, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కమిషనర్‌కి వినతి

- **నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్.**


**నాచారం, విశాలభారతి:** నాచారం డివిజన్ లోని పలు సమస్యల పరిష్కారానికి నిధుల మంజూరు కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్. అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు అయిన 64 లక్షల నిధులు కన్సెల్ అవ్వగా బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని తిరిగి నిధులు మంజూరు చేయాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన జ సి తక్షణమే మంజూరు చేయటం జరిగింది.అలాగే రం రెడ్డి నగర్ లోని వర్షపు నీటి సమస్య పరిష్కారానికి ఇదివరకు ఈఎస్ఐ హాస్పిటల్ లో నుండి ఉన్న నాలా స్థానం లో పైపులైన్ వేయించాలని కోరడం జరిగింది.అలాగే రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ శాంతి గార్డెన్స్ ఇంద్రానగర్ రవీంద్ర నగర్ వైపు ప్రజలకు ఒక పార్కు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## మనువాద చేతుల్లో జాతీయ విద్యా విధానం

నూతన జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆమోదించింది దాదాపు 5 సంవత్సరాల తరువాత ఎట్టకేలకు ఒక అధికారక పత్రము విడుదల అయ్యింది దీని వెనక 5 సంవత్సరాల పాటు కొనసాగిన కృషి ఉన్నది 2015లో విద్యా విధానానికి సంబంధించి కొన్ని అంశాలను అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం చర్చ కొరకు విడుదల చేసింది. ఆ తరువాత 2016లో టి ఎస్ ఆర్ సుబ్రహ్మణ్యం కమిటీని నియమించింది. 2017లో ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం దాన్ని అధికారకంగా విడుదల చేయకుండా, తానే నూతన జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడానికి ప్రతిపాదనలు అంటూ 43 పేజీల డాక్యుమెంట్ను విడుదల చేసింది. ఆ తరువాత కొంత కాలానికి కె. కస్తూరి రంగన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని నియమించింది .ఈ కమిటీ కూడా అనేక సంప్రదింపులు జరిపి, తాను ఒక నివేదికను తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి 2019లో సమర్పించింది. కేంద్ర ప్రభుత్వం ఆ నివేదికను బహిర్గత పరిచింది. ఆ తర్వాత కూడా అనేక సమాలోచనలు చేసి, రెండు మూడు ముసాయిదాలను విడుదల చేసి, అంతిమంగా ఒక 66 పేజీల డాక్యుమెంట్ను జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విడుదల చేసింది. ఐదు సంవత్సరాల కృషి తర్వాత, రెండు కమిటీలు తమ నివేదికలను సమర్పించిన తర్వాత, ఎంతో అంతరాత్మథన జరిగిన తర్వాత, చివరకు 66 పేజీలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానం ఆమోదాన్ని పొందింది. ఇప్పుడు అమలులో ఉన్న జాతీయ విద్యా విధానం 1986లో రూపొందించినది అంటే సుమారు 34 సంవత్సరాల తర్వాత విద్యకు సంబంధించిన కొత్త విధాన పత్రం తయారైంది 1986 నాటి విధాన పత్రం ప్రపంచీకరణ తొలినాళ్లకు చెందినది. ఇప్పటి ఈ విధాన పత్రం నయా ఉదారవాదంలో నిండ మునిగిపోయిన సందర్భానికి చెందినది. కొత్త జాతీయ విద్యా విధానాన్ని తయారు చేయడానికి 2015లో సంకల్పించినప్పుడే విద్యా రంగంలో అలజడి మొదలైంది దేశంలోని



ప్రజాస్వామిక వాదులు, ఉదారవాదులు ,లౌకికవాదులు, కమ్యూనిస్టులు ,విద్యార్థి సంఘాలు ,తదితర భావజాలాలకు చెందిన వారందరూ ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త జాతీయ విధానాన్ని గురించి ఆందోళన వ్యక్తం చేశారు అనేక చర్చలు చేశారు ,ఢిల్లీలో నిరసన చేశారు, అనుకున్న విధానాన్ని ఈ విధాన పత్రం మనువాద భావజలంతో మార్కెట్ విద్యా విధానాన్ని రూపొందించేటప్పుడు ఆ కొత్త విధానాన్ని చెప్పే డాక్యుమెంటు వివరంగా తగినన్ని పేజీలతో ఉండాలి నిజానికి కస్తూరి రంగన్ సమర్పించిన నివేదిక 400కు పైగా పేజీలతో ఉంది దాన్ని పక్కన పెట్టి కేవలం 66 పేజీలతో కూడిన విధాన పత్రాన్ని ఆమోదించడం ఆశ్చర్యకరమైన విషయం అయితే కస్తూరి రంగన్ కమిటీ నివేదిక ఇప్పుడు ఆమోదించబడిన 66 పేజీల విధాన పత్రం భావాజాలంలో ఒకే విధంగా ఉన్నాయి భారత రాజ్యాంగం భారతదేశాన్ని నుంచి రాష్ట్రాల సమైక్య అని పిలిచే రాజ్యాంగం ప్రవేశికలో దాని మౌలిక విలువలు ఇమిడి ఉన్నాయి .ఆ మౌలిక విలువల్లో భాగమైన సెక్యులరిజం, సోషలిజం ,ప్రస్తావన లేకుండా ఈ నివేదిక ఉన్నది. మన దేశంలో అనేక కులమతాలు ఉన్నాయి. బీద ,ధనిక తేడాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వద్దంగా పరిపాలన సాగిస్తూ సెక్యులరిస్టు విలువలతో సోషలిస్ట్ దిశగా ప్రయాణం చేయవలసిన సమాజం మనది. విద్యారంగంలో ఈ విలువలకు ఎంతైనా ప్రమేయం ఉంటుంది. మనువాదాన్ని భారతీయ సాంస్కృతిగా చెప్పి ఆర్ ఎస్ ఎస్ బిజెపిల రాజకీయంగా తీవ్ర జాతీయవాదాన్ని ప్రచారం చేస్తున్నాయి. ఈ విధాన పత్రంలో ప్రాథమిక విధుల గురించి చెప్పబడింది .భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుల గురించి లేవు. ప్రజలకున్న హక్కులను నిరాకరించి కేవలం పేర్కొనే దృక్పథంలో నిరంకుశ తత్వపు జాడలు ఉన్నాయి. ఒకవైపు ప్రాథమిక హక్కుల ప్రస్తావన లేకుండా మరొకవైపు ఆదేశిక సూత్రాల ప్రస్తావన లేకుండా కేవలం ప్రజల విధులను మాత్రమే పేర్కొనే దృక్పద నయా ఉదారవాద భావజాలానికి చెందినది. ఈ భావాజాలంలో ప్రజలు సరుకుల వంటి వారు సరుకులకు వినీమయం మాత్రమే ఉంటుంది. ఇప్పటివరకు కొనసాగుతున్న 10 + 2స్థానాలలో 5+ 3 + 3 +4 విధానం పాఠశాల విద్యారంగంలోకి వచ్చింది. ఇప్పటివరకు పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వ పరిధిలో లేదు. ఈ కొత్త విధానంలో దాన్ని కూడా పాఠశాల విద్య పరిధిలోకి తీసుకువచ్చి 3 నుండి 18 ఏళ్ల వయసు వరకు విద్యను పాఠశాల విద్యగా చెప్పింది. అయితే విద్యాహక్కు చట్టంలో మాత్రం 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యా హక్కు ఇవ్వబడింది .ఈ కొత్త విధానం పాఠశాల విద్య యొక్క పరిధిని పెంచింది విద్యాహక్కు చట్టం కిందికి ఆమోదిస్తుందని నమ్మకం లేదు. ఈ విద్య విధానంలో మాతృభాష బోధన మద్యమంగా5వ తరగతి వరకు, 8వ తరగతి వరకు ఉండవచ్చునని చెప్పబడింది. అయితే ఈ మాతృభాష తప్పనిసరి బోధన మాధ్యమంగా చేయలేదు. ఈ విధానాన్ని రూపొందించిన కేంద్ర ప్రభుత్వమే తన కేంద్రీయ విద్యాలయాలలో వాటిని అమలు చేయబోవడం లేదు. దీన్నిబట్టి ఈ మాతృభాషకు ఇవ్వబడిన ప్రాధాన్యత ఏమిటో తెలుస్తుంది బోధన మాధ్యమంగా ఇంగ్లీష్ ఉండడం పట్ల మోజు ఉన్న పరిస్థితులలో మాతృభాషకు ఇవ్వబడిన ప్రాధాన్యత ఏమిటో తెలుస్తుంది. మాతృభాషలో విద్యారంగంలో కనుమరుగా అయ్యే పరిస్థితులే ఉన్నాయి. ఈ విద్యా విధానంలో జిడిపిలో 6% శాతం నిధులను విద్యకు కేటాయించాలని ఉంది. ఈ ఆరు శాతం నియమం 1966 నుండి ఉంది .కానీ అర్థ శతాబ్దం గడిచిపోయినప్పటికీ పరిస్థితులలో మార్పు మాత్రం రాలేదు. విద్యా రంగానికి 4% శాతం లోపే నిధులు కేటాయించడం జరుగుతుంది. ఈ విద్యా విధానం అమలు కావడం వల్ల ఇప్పటికే సమాజంలో ఉన్న అంతరాలు అనేక రూపాలలో ఉన్న వివక్షలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉన్నది .ఈ అంతరాలు వివక్షల కొత్త రూపాలను కూడా సంతరించుకోవచ్చును. విద్యారంగం మరింతగా ప్రైవేటీకరింప పడుతుంది. పెట్టుబడును ఆకర్షిస్తుంది హిందూ జాతీయ విధానికి ఒక అలంబనగా నూతన విద్యా విధానం ఉంది. ఈ విద్యా విధానాన్ని పూర్తిగా తిరస్కరించి ఆవాస ప్రాంత పాఠశాలల ఆధారంగా నడిచే కామన్ స్కూల్ విద్యా విధానాన్ని మనదేశంలో అమలు పరచాలి. వ్యాపారి కర్ణ లేనటువంటి విద్యా విధానం కావాలి. దేశీయ వనరులను దేశ సాంకేతిక పరిజ్ఞానంలో ఉపయోగించుకోవడానికి పనికివచ్చే ఒక దేశ విద్యా విధానం ఈ దేశానికి అవసరం.



Sk. ఆసిఫ్
పి.డి.ఎస్.యు. నేత
ఉస్మానియా యూనివర్సిటీ
8074270159

## శభాష్..మాణిక్ యాదవ్

- **అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు**
- **మాణిక్ యాదవ్ అధ్వర్యంలో 'కేసిఆర్ క్రికెట్ ట్రోఫీ'**
- **సొంత నిధులతో ట్రోఫీ నిర్వహణ, రూ.లక్ష నగదు బహుమతులు**
- **ఘనంగా టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం**
- **బహుమతులు అందజేసిన హరీష్ రావు**





**పటాన్ చెరు, విశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ కు చెందిన బీఆర్ఎస్ యువనేత మాణిక్ యాదవ్ 'కేసిఆర్ క్రికెట్ ట్రోఫీ' పేరిట పోటీలు విజయవంతంగా నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్నాడు. ఇందుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాణిక్ యాదవ్ ను ప్రశంసించారు. ఐలాపూర్ గ్రామంలో గత వారం రోజుల పాటు కేసీఆర్ క్రికెట్ ట్రోఫీని నిర్వహించి ముగింపు కార్యక్రమాన్ని మాణిక్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. తన సొంత నిధులతో పోటీలను నిర్వహించిన మాణిక్ యాదవ్ విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందించారు. ముగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ భారీ ఏర్పాట్లను చేసి హరీష్ రావును ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులను ఆహ్వానించి హంగామా సృష్టించారు. సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేసిఆర్ క్రికెట్ ట్రోఫీ పేరిట మాణిక్ యాదవ్ టోర్నమెంట్ నిర్వహించి ముగింపు కార్యక్రమానికి తనకు ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ట్రోఫీని ఘనంగా, విజయవంతంగా నిర్వహించినందుకు హరీష్ రావు మాణిక్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్వీకరిస్తూ గెలిచే వరకు కృషి చేయాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, సోమిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మేరాజ్ ఖాన్, కృష్ణ కాంత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
17.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


### రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ఆర్ఎస్ఎస్ మాజీ నేతలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నారని రాజ్యాంగ పరిషత్ చర్చలు చెబుతున్నాయని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. బీజేపీ మాయమాటలతో దేశ ప్రజలను మోసం చేస్తోందని, బదులుగా కాంగ్రెస్‌పై నిందలు వేస్తోందని ఆరోపించారు. జాతీయ జెండాను, అశోక్ చక్రాన్ని, రాజ్యాంగాన్ని ద్వేషించిన వారే నేడు రాజ్యాంగంపై పాఠాలు బోధిస్తున్నారని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని, అందుకే కుల గణనను వ్యతిరేకిస్తోందని వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విమర్శనాస్త్రాలు సంధించారు.





## కామ్రేడ్ పిట్ల ఎల్లన్న ఆశయ సాధనకు కృషి

- **కామ్రేడ్ పిట్ల ఎల్లన్న ఆశయ సాధనకు కృషి**
- **సిపిఐ (మాల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ**

**బాల్కొండ, విశాల భారతి**

ప్రజాపంథా నేత అమరజీవి, విప్లవ యోధుడు కామ్రేడ్ పిట్ల ఎల్లన్న ఆశయాల సాధనకు పునరంకితమౌదామని అమర వీరుల రక్తతర్పనతో శ్రమజీవుల రాజ్యాన్ని నిర్మిద్దాం అని సిపిఐ (మాల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ పిలుపు ఇచ్చారు. సోమవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని పిట్ల ఎల్లన్న స్థూపం వద్ద ఆయన 34వ వర్ధంతిని జరిపారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి,జోహార్లు అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ (మాల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ మాట్లాడుతు... సిపిఐ (మాల్) ప్రజాపంథా నాయకుడిగా, రైతుకూలీ సంఘం నేతగా కామ్రేడ్ పిట్ల ఎల్లన్న గ్రామీణ ప్రాంతంలో అనేక రైతంగా పోరాటాలు నిర్వహించిన విప్లవ పోరాట యోధుడు అని అన్నారు. రైతు కూలి సంఘాలను గ్రామ గ్రామాన నిర్మాణం చేసి విప్లవోద్యమ అభివృద్ధికి కృషి చేస్తున్న కామ్రేడ్ ఎల్లన్నను చూసి,బలమైన ఉద్యమాలు నిర్మిస్తున్న ప్రజాపంథా పార్టీపై కక్షపూనిన అతివాద పంథాను ఎంచుకున్న మావోయిస్టు, ఆనాటి పీపుల్స్ వార్ కామ్రేడ్ పిట్ల ఎల్లన్నను హత్య చేశారన్నారు.ఆయన ఆశయం ఇప్పటికీ కొనసాగుతుందన్నారు. ప్రజలే చరిత్ర నిర్మతలని మావో చెప్పిన ప్రకారంగా సిపిఐ (మాల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) ప్రజా పోరాటాలతో ముందుకెళ్తుందన్నారు. తనని హత్యచేసిన తన ఆశయాన్ని మాత్రం మేము కొనసాగిస్తున్నాం అన్నారు. కామ్రేడ్ పిట్ల ఎల్లన్న ఆశయాలు సాధించడం అంటే బలమైన విప్లవద్ద నిర్మాణం,శ్రామికుల శ్రమరాజ్యం సాధించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (మాల్)మాస్ లైన్ భీమ్‌గల్ మండల కార్యదర్శి కె.రాజేశ్వర్,ఆర్మూర్ డివిజన్ నాయకులు జిలకర నడ్పి నర్సన్న,ఆర్.దామోదర్, బీ.బాబన్న,జి.సాయిరెడ్డి,ఇ.రమేష్, అంబిక గంగాధర్,కె.ఆశిస్,సిహెచ్. రాజేశ్వర్,పి వై.ఎల్ జిల్లా అధ్యక్షులు అనిస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అబ్బురపరిచేలా కార్వీ బేబీ ఫోటో స్టూడియో

- **సూర్యాపేట జిల్లా కేంద్రంలో అత్యధిక టెక్నాలజీతో ఏర్పాటు చేయడం అభినందనీయం**
- **సూర్యాపేట జిల్లా, పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి**
- **ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్**



**సూర్యాపేట, విశాల భారతి**

చిన్నారులను అబ్బురపరిచి ఆకట్టుకునేలా సూర్యాపేట జిల్లా కేంద్ర నడిబొడ్డున మెడికల్ కళాశాల ఎదుట అత్యాధునిక టెక్నాలజీతో కార్వీ బేబీ ఫోటో స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదుట ఫోటోగ్రాఫర్ కోడం రంజిత్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్వి బేబీ ఫోటో స్టూడియోను ఆయన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్యతో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. సాధారణంగా చిన్నారులు ఫోటోలు దిగాలంటే తల్లిదండ్రులను ఫోటోగ్రాఫర్ ను ఎంతో ఇబ్బంది పెడతారని అలాంటి చిన్నారులను దృష్టిలో ఉంచుకొని వారికి నచ్చే విధంగా కొన్ని సెట్టింగ్స్ ఏర్పాటు చేసి బేబీ ఫోటో స్టూడియోను నెలకొల్పడం జరిగిందన్నారు. చిన్నారుల మొదటి పుట్టినరోజు కావచ్చు మరే ఇతర శుభకార్యమైన ఫోటోలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇక్కడ రకరకాల సెట్టింగ్స్ తో పాటు రకరకాల డ్రస్సులతో అందమైన చిన్నారుల ఫోటోలు దిగే అవకాశం ఉందంటున్నారు. సూర్యాపేట ప్రాంతవాసులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రో. రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కొచ్చర్ల రవి, నజీర్ మిక్సింగ్ యూనిట్, సాయి రెడ్డి, పాషా, జానీ, రాము, నగేష్, వెంకట్, సురేష్, వారణాసి రమేష్, సైదులు, శేఖర్, హరి, జగదీష్, సంతోష్ రెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మహా పిరమిడ్ పత్రీజీ ధ్యాన మహాయోగాలు

- **ప్రపంచ వివిధ ప్రాంతాల నుంచి సంబరాలలో పాల్గొనున్న ధ్యానులు**
- **ప్రతిరోజు లక్ష మందికి ఉచితంగా భోజన వసతి**
- **ధ్యాన మహా చక్రాల మహాయాగానికి ఏర్పాట్లు పూర్తి**
- **ధ్యానం చేసేందుకు వీలుగా భారీ ప్రాంగణం**
- **పిరమిడ్ లోపల ఒకేసారి 5000 మంది ధ్యానం**









**ఆమనగల్లు, విశాల భారతి :**

ప్రపంచ ప్రసిద్ధ మహేశ్వర మహా పిరమిడ్ ధ్యాన మహా యాగము3 వేడుకలకు ముస్తాబైంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో ఉన్నది పిరమిడ్ కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో ఈనెల 21 నుంచి 31 వరకు 11 రోజులపాటు నిర్వహించే పత్రీజీ ధ్యాన మహాయోగాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహేశ్వర మహా పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీస్ మూమెంట్ ఆల్ ఇండియా కోఆర్డినేటర్ డి మాధవి వెల్లడించారు. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా పత్రీజీ లేని లోటు రాకుండా ధ్యాన మహా త్యాగాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపుగా ప్రతిరోజు లక్ష మందికి ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కడ్తాల కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ కు ప్రపంచ పటంలో పిరమిడ్ గా గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా కుల మత వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా ధ్యాన మహా యాగాలను విజయవంతం చేయాలన్నారు. పత్రీజీ స్థాపించిన మహా పిరమిడ్ కు కడ్తాల ప్రపంచంలోనే గొప్ప గుర్తింపు లభించిందన్నారు. ఈ పదకొండు రోజులు జరిగే పత్రీజీ మహాయాగాలకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు ఏర్పాటు అయ్యాయని,21 న సాయంత్రం 5 గంటలకు 35 వేల మందితో ఈ యాగాలు ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పత్రీజీ బతికున్న సమయంలో ఈ మహా పిరమిడ్ కు లక్షలాది మంది ధ్యానులను తయారు చేయడం జరిగిందని వారందరూ దీనిని కాపాడుకుంటారని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ప్రతిరోజు లక్ష మంది ధ్యానులతో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి ధ్యానులు, పిరమిడ్ మాస్టర్లు, ఆధ్యాత్మిక వేత్తలు భారీ ఎత్తున రానున్న నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ధ్యానులకు ప్రతిరోజు లక్ష మంది భోజనం చేసేలా ఏర్పాటు కల్పిస్తున్నారు. సరస్వతీ ప్రాంగణంలో ఒకేసారి 30 వేల మంది సామూహిక ధ్యానము చేసుకునేలా వేదికను ఏర్పాటు చేశారు.

**ఎత్తయిన పిరమిడ్ నిర్మాణం**

32,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 113.6 మీటర్ల ఎత్తుగా 6 వేలకు పైగా ధ్యానులు ఒకేసారి ధ్యానము చేసేందుకు వీలుగా బండ రాళ్లు, ఇనుముతో నిర్మించారు. పిరమిడ్ నలువైపులా పచ్చని చెట్లతో అందంగా ముస్తాబు చేస్తారు. ఈ నిర్మాణము ఒకఅద్భుతమని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు గతంలోనే గుర్తించి రికార్డు అందజేశారు. పిరమిడ్ మధ్యలో కింగ్ చాంబర్ పాటు క్వీన్ ఛాంబర్ ఉన్నాయి. కింగ్ చాంబర్ పై 500 మంది వరకు, క్విన్ ఛాంబర్ పై 250 మంది వరకు ధ్యానము చేయవచ్చు. పిరమిడ్ ధ్యానము చేస్తే ప్రాణశక్తి మూడు రెట్లు అధికంగా శరీరంలోకి ప్రవేశిస్తుందని ధ్యానుల నమ్మకం. ధ్యానులకు సేవలు అందించేందుకు వాలంటీర్లను, పిరమిడ్ పరిసరాలలో వైద్య సేవల కోసం ప్రత్యేక వైద్య శిబిరము, ప్రయాణికుల ఏర్పాటు, విల్లాస్, గార్డెన్,చిన్న పిల్లల కోసం బాల కేంద్రంతోపాటు అఖండ ధ్యాన కేంద్రాలను ఏర్పాటు చేశారు.



## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

- **పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్ లోని జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ వికలాంగులు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారు పని చోట ర్యాంపులు, కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ వికలాంగులకు సంక్షేమ శాఖ తరపున అమలు అవుతున్న పథకాలను దివ్యంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు నర్సింహాచారి మాట్లాడుతూ అన్ని కార్యాలయాలలో వారికి వసతులు కల్పించాలని, అదే విధంగా సదరం సర్టిఫికేట్ ల జారీలో జాప్యం జరగకుండా చూడాలని పిడి డీఆర్డీఏను కోరారు.




## సహభావన క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఎల్బీనగర్ ,విశాలభారతి :**

నాగోల్ ఆనంద్ నగర్ లోని సహభావన క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపల్లి జోసెఫ్ ఆధ్వర్యంలో సహభావన అపార్ట్మెంట్స్ బిఅండ్సి మధ్యలో క్రిస్మస్ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా స్పెషల్ సాంగ్స్, గీతాలాపన, యవనస్తుల స్కిట్స్, చిన్నారుల నృత్యాలు, బహుమతుల ప్రధానం, కేక్ కటింగ్ క్యాండిల్ లైటింగ్ ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా బిషప్ కే.తిమోతి పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచమంతా క్రిస్మస్ గా జరుపుకుంటారని తెలిపారు. క్రిస్మస్పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగాలకు చిహ్నమని చెప్పారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి జోసెఫ్ మాట్లాడుతూ ఇక్కడ కులమతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటామని అన్నారు. క్రైస్తవం అంటే మతం కాదని అదొక సత్య మార్గమని తెలిపారు. తమకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ యేసు దయవల్ల ప్రతి సంవత్సరం మరింత ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటామని అన్నారు. ఆ కరుణామయుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, దైవజనులు, దైవ సేవకులు విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ను పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలడుగు నితిన్ మర్యాద పూర్వకంగా కలిశారు.



## తీగల గిరిధర్ రెడ్డిని సన్మానించిన గౌడ్స్ సంఘం నాయకులు

**నూతనకల్ విశాల భారతి**

నూతనకల్ మండల కేంద్రం లో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన తీగల గిరిధర్ రెడ్డి గౌడ్ సంగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు బూడిద మల్లయ్య, పెద్ద గౌడ్. బండపల్లి శ్రీనివాస్, సారకల్ల గౌడ్ మొగుళ్ళు. శ్రీరాములు, మొగుళ రవి, బండపల్లి సాగర్, మొగుళ్ల వెంకన్న, బండపల్లి యాదగిరి,పూజల సైదులు, బత్తిలి లింగయ్య, బండపల్లి లింగయ్య, బూడిద వెంకటేశ్వర్లు, బండపల్లి శ్రీరాములు, బండపల్లి దశరథ, అనంతల వెంకన్న, బత్తిని లక్ష్మయ్య, బండపల్లి లింగయ్య, బండపల్లి వెంకన్న, బండపల్లి సాయిలు, బండపల్లి శ్రీనివాస్, మొగుళ్ళ ఉప్పలయ్య, మొగుళ్ల రమేష్, బండపల్లి చంద్ర, బండపల్లి సంపత్, బండపల్లి మహేష్, బండపల్లి జలంధర్, సమ్మటి లింగస్వామి, బండపల్లి మహేష్, బత్తిని మురళి, బత్తిని నారాయణ,ఉడుగుల బుల్లి, బండపల్లి మహేష్, బండి మహేష్, బత్తిని వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
17.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రేపు లోక్‌సభలో జమిలి ఎన్నికల బిల్లు

**విశాలభారతి, నేషనల్‌బ్యూరో:** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం లోక్‌సభలో జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశ పెట్టనున్నది. కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాలే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. అయితే.. బిల్లు ఆమోదానికి 361 మంది ఎంపీల మద్దతు కావాలి. ప్రస్తుతం ఎన్డీఏకు 293 మంది ఎంపీల మద్దతు ఉన్నది. విపక్ష ఇండియా కూటమికి 235 మంది ఎంపీల బలం ఉన్నది. మరి రేపు ఏం జరుగుతుందో చూడాలి.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి.




# ప్రతి ఒక్కరు నేత్రదానం చేయండి

- నేత్రదానం చేయండి - మరో ఇద్దరికి దృష్టి భాగ్యం కల్పించండి
- లయన్స్ క్లబ్ బ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :**

జిల్లా ఆందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళావతి బాయి అదేశానుసారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి చూపు మందగించిన వారికి, వృద్ధులకు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి సేవానందించి వారికి కొండంత అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గస్థాయిలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒకరి నేత్రదానం ఇద్దరికి చూపు కల్పిస్తుందని తెలిపారు.కంటి వైద్యులు యం చంద్రశేఖర్ 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మందికి శస్త్రచికిత్సల నిమిత్తం రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి పంపించినట్లు క్లబ్ పి ఆర్ ఒ పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పరిక్షిత్ నరేంద్ర, క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, జిల్లా చైర్మన్ లయన్ యం చంద్రశేఖర్ హెచ్ఈఓ తిరుపతి రెడ్డి, గోపాల్ పి అర్ ఒ పాష మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే

- సర్పంచులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు

**ఆమనగల్లు, విశాలభారతి :**



బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నరని మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆరోపించారు.ఆమనగల్లు పట్టణంలోపట్టణంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి సర్పంచులను ఉపసర్పంచ్ లకు బిల్లు ఇవ్వకుండా వారి ఆత్మహత్యకు కారణమైన బిఆర్ఎస్ పార్టీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి సమస్యల గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి పట్టించుకోని అప్పటి ఆర్థిక మంత్రి హరీశ్ రావు,ఇప్పుడు అసెంబ్లీలో సర్పంచ్ ల పెండింగ్ బిల్లులపై మొసలి కన్నీరు కార్చడం, వాకౌట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్ దే నని, బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా, పెండింగ్ లో పెట్టి, సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను కూడ దారి మళ్లించి, సర్పంచ్లను ఇబ్బందులకు గురిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ల సమస్యలు పట్టని బీఆర్ఎస్ నేతలు, అధికారం కోల్పోయాక మొసలి కన్నీరు కార్చడం, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం, అవాకులు చేవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సర్పంచ్ల పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ బలరాం, సీనియర్ నాయకులు ఖలీల్, ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ ఆలీం, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వస్పుల శ్రీకాంత్, కండె సాయి, మహ్మద్ రఫీ, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# లబ్ధిదారుల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులను అందజేశారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వారన్నారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలీం, ఖాదర్, రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణికి 79 దరఖాస్తులు

- సీఎం ప్రజావాణి, కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తులు వెంటనే పరిష్కారం కావాలి
- ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి
- ఇంటింటి కుటుంబ సర్వేకి సహకరించిన అధికారుల అందరికీ శుభాకాంక్షలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాల భారతి**

ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి. రాంబాబుతో కలిసి ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మొత్తం 79 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా తాసిల్దార్ లకు భూములకు సంబంధించిన 22 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండలాధికారులు మండలాలలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై చేసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుదారుడి దరఖాస్తు పరిష్కరించలెకపోతే దానికి గల కారణాలను వెంటనే దరఖాస్తుదారునికి తెలియజేయాలని, వివరాలు రాతపూర్వకంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా ప్రోటోకాల్ ను తప్పక పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే సమిష్టిగా అధికారులందరూ కృషిచేసి విజయవంతం చేసినందుకు కలెక్టర్ స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు వెంటనే స్పందించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేని కూడా సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి. వి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ ఎల్. కిషన్,డిఎంహెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డి టి డి ఓ శంకర్, డిడబ్ల్యుఓ నరసింహారావు, డీఎవో భాస్కర్ రెడ్డి, డి ఎం డబ్ల్యు ఓ జగదీష్ రెడ్డి,ఎసిడి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత,బిసి అభివృద్ధి అధికారి అనసూయ, ఎల్ డి ఎం బాపూజీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులపై గలమెత్తిన ప్రతిపక్ష నాయకులకు కృతజ్ఞతలు

- లక్ష్మి నర్సింహా రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :**



రాష్ట్రంలో మాజీ సర్పంచులకు అండగా నిలిచి సోమవారం అసెంబ్లీలో పెండింగ్ బిల్లులపై గలమెత్తిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రవు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తమ బాధలను అసెంబ్లీ దృష్టికి తీసుకు వచ్చి కష్టాలనువివరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కరోనా క్లిష్ట సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయక ఎంతో కష్టపడి, గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేసి దేశవ్యాప్తంగా తెలంగాణ పల్లెలకు గుర్తింపు తీసుకొచ్చిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించక, రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులను నానా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వాన్ని అసెంబ్లీ సాక్షిగా నిలదీసి సర్పంచులకు అండగా నిలబడిన ప్రతిపక్షానికి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పెండింగులో ఉన్న గ్రామ పంచాయతీల బకాయిలను వెంటనే విడుదల చేయాలి లేని పక్షంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచుల కుటుంబాలను ఈ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచుల నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం భయపడి సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం హేయమైన చర్య, వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# వీరన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

**భీమదేవరపల్లి విశాల భారతి**

మండలంలోని కొత్తకొండ గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ప్రారంభ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.సూర్య భగవానుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ మాసానికి ధనుర్మాసం అని పేరు వచ్చినట్లు అర్చలుకు పేర్కొన్నారు. ధనుర్మాస ఆరంభ ఉత్సవాలను ప్రాంతీయ వాడుక భాషలో సంక్రాంతి నిలబెట్టుట అని అర్థం. గణపతి పూజ, శైవ శుద్ధి పుణ్యవాహచనం ఘట్టం పూజలు నిర్వహించి స్వామికి బ్రహ్మోత్సవ పత్రిక అనగా 'కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక' అర్చకుల చేతుల మీదుగా రాసి ఆలయ కార్య నిర్వహణ అధికారికి అందించారు. అనంతరం అందరు కలిసి ప్రదక్షిణ పూర్వకంగా ఆలయంలోకి వెళ్లి స్వామివారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, సందీప్, వినయ్ శర్మ, వీరభద్రయ్య, శరత్ చంద్ర, శివకుమార్, శ్రావణ్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎర్రం విజయ్ కుమార్ గుప్తా పుట్టినరోజు వేడుకలు

**సూర్యాపేట, విశాల భారతి**

ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా ఏజెంటు, తన సేవా దృక్పథం ద్వారా అందరి మన్ననలు పొందిన కౌటికె విఠల్ తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం ద్వారా ఒక్క నూతన ఆదర్శానికి నాంది పలికారు. ప్రతి మనిషి జీవిత భరోసా కు ఎల్ఐసి పాలసీలు చేయించడమే కాకుండా పాలసీదారుల జన్మదినోత్సవాలను కూడా ఏజెంట్లు నిర్వహించటం ఒక నూతన ఆదర్శానికి నాంది పలికినట్లు అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు చందా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం వాసవి కన్స్ట్రక్షన్స్ అధినేత, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు ఎర్రం విజయ్ కుమార్ 60వ జన్మదిన సందర్భంగా వెయ్యి మంది అన్నార్తులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ తన పాలసీదారుల పట్ల కౌటికె విఠల్ చూపించే

నిబద్ధత, సేవా తత్పరత ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అన్నారు. ప్రతి విలువైన పాలసీదారుడు జన్మదినానికి 1000 మందికి అన్నార్తులకు భోజనం అందించడం ఆయన దానగుణానికి నిదర్శనం అని కొనియాడారు. ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం మానవతా ధర్మానికి అద్భుత ఉదాహరణ అని కొనియాడారు. పాలసీదారుడు ఎర్రం విజయ్ కుమార్ కూడా తన నిస్వార్థ సేవలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కౌటికె విఠల్ మాట్లాడుతూ తన పాలసీదారుల జన్మదినోత్సవాలను పురస్కరించుకొని అన్నార్తులకు భోజన వసతులు కల్పించడం ద్వారా ఆధ్యాత్మిక తృప్తి పొందుతున్నాను అని తెలిపారు. సేవా దృక్పథంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కౌటికె విఠల్ సేవలను కొనియాడారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా.

**ఎల్బీనగర్,విశాలభారతి :**



ప్రో కబడ్డీ జూనియర్స్ లో జాతీయ స్థాయి లో మొదటి స్థానంలో నిలిపి తెలంగాణకు పేరు తేవాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రో కబడ్డీ జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు సన్నహకంగా నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు సమావేశం లో ముఖ్య అతిథిగా ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని క్రీడాకారులకు ట్రాక్ షూట్ లను నోసా బృందంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన క్రీడ పాలసీ ద్వారా సిఎం రేవంత్ రెడ్డి క్రీడలను అన్ని. రంగాల్లో అభివృద్ధి చేయనున్నారని అన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ నోస తో కలిసి సహకారం అందిస్తామన్నారు. ప్రో కబడ్డీ జూనియర్స్ క్రీడాకారులు పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఉప్పల్ మండల MEO రామా రావు మాట్లాడుతూ క్రీడలు. విద్యలో నాగోల్ ప్రభుత్వ పాఠశాల ముందుందన్నారు. ప్రో కబడ్డీ జూనియర్స్ విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ లక్ష్మీదేవి, నాగోల్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కంధికంటి ఖన్నా గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, చంద్రశేఖర్ ఆజాద్, పల్లే లింగం గౌడ్, నాళ్ల ఉమామహేశ్వర్ గుప్త, జగదీష్, రంజిత్ గౌడ్, ఉపాధ్యాయులు రవి కుమార్, విమల ఫిజికల్ డైరెక్టర్స్ శంకర్ నాయక్, మమత, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





# UI' రెగ్యులర్ ఫిలిం కాదు.


సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్- ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్ట్రావగంజా'UI ది మూవీ' తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ & వీనస్ ఎంటర్టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20 న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన, నిర్మాత ఎస్ కే ఎన్ అతిధులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సూపర్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ముందుగా తెలుగు ఇండస్ట్రీకి కృతజ్ఞతలు. ఇండియానే కాదు.. వరల్డ్ నే షేక్ చేస్తుంది టాలీవుడ్. 1000 కోట్లు, 2000 కోట్లు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ కొడుతున్నారు. అయినప్పటికీ ఒక చిన్న టాలెంట్ ని చూసి కూడా గొప్పగా ఆదరిస్తున్నారు. దానికి నేనే నిదర్శనం. మీ ప్రేమను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. బుచ్చిబాబు గారి ఉప్పెన సినిమా చూసి షాక్ అయ్యాను. ఆయన ఫస్ట్ సినిమాల అనిపించలేదు. రామ్ చరణ్ గారితో నెక్స్ట్ ఫిల్మ్ చేస్తున్నారు. ఐ విష్ హిం ఆల్ ద వెరీ బెస్ట్. బేబీ సినిమా నాకు చాలా నచ్చింది. అలాంటి ఆలోచన దర్శక నిర్మాతలకు ఎలా వచ్చిందో అని ఆశ్చర్యపోయాను. నిర్మాత ఎస్ కే ఎన్ గారికి ఆల్ ది వెరీ బెస్ట్. తెలుగు ఆడియన్స్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను 20 ఏళ్ల క్రితం చేసిన సినిమాల్ని ఇంకా గుర్తుపెట్టుకుని నన్ను ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. మీ అందరి ప్రేమ, ప్రోత్సాహం చూస్తుంటే ఇంకా అద్భుతమైన సినిమాలు తీయాలని తపన కలుగుతుంది.

# వారియర్ లుక్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ "సంబరాల ఏటిగట్టు"లో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి దుర్గతేజ్ మేకోవర్ అయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన "సంబరాల ఏటిగట్టు" సినిమా కార్నేజ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ వీడియోలో వారియర్ లాంటి ఫిజిక్ తో సాయిదుర్గ తేజ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. స్ట్రిక్ట్ డైట్, ఎక్సర్ సైజ్ తో ఈ సినిమా క్యారెక్టర్ కు తగినట్లు మారిపోయారు సాయిదుర్గ తేజ్. ఈ ఇంటెన్స్ యాక్షన్ సినిమాకు, తన క్యారెక్టర్ కు వందశాతం న్యాయం చేసేందుకు సుప్రీమ్ హీరో పెడుతున్న ఎఫర్ట్స్ ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. సంబరాల ఏటిగట్టు కార్నేజ్ చూస్తే ఈ సినిమాతో సాయి దుర్గతేజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారో తెలుస్తోంది.



# కన్నప్ప నుంచి మోహన్ లాల్ లుక్ రిలీజ్..



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ చేపట్టిన ప్రమోషన్ కార్యక్రమాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్లు భాగమవుతున్నారు. తాజాగా మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్ లాల్, కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ రిలీజ్ చేశారు. గంభీరమైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్ లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్ గా మారింది.



# రీఎంట్రీ ఇస్తుందా?

ఇలియానా ప్రస్తుతం ఓ తల్లిగా, భార్యగా జీవితాన్ని ఆస్వాదిస్తోంది. ఓవైపు కొడుకు, భర్తతో ఉన్న ఫొటోల్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూనే, మరోవైపు అభిమానులతో చిట్ చాట్ కూడా చేస్తుంది. అయితే రీఎంట్రీపై మాత్రం ఆమె సస్పెన్స్ కొనసాగిస్తూనే ఉంది. మరికొన్ని నెలల్లో కెమెరా ముందుకొస్తానని ఇలియానా గతంలో ప్రకటించింది. కానీ ఆమె రీఎంట్రీ ఇవ్వకుండానే 2024 సంవత్సరాన్ని ముగించింది. ఈ నేపథ్యంలో మరోసారి తన రీఎంట్రీపై స్పందించింది ఇలియానా. ఇంకొన్ని రోజులు ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేసి, ఆ తర్వాత సినిమాలు, వెబ్ సిరీసుల్లో నటిస్తానంటూ తన మనసులో మాటను బయటపెట్టింది. గత కొన్నేళ్లుగా ఇలియానా సినిమాలైతే చేస్తోంది కానీ, బాక్సాఫీస్ వద్ద సక్సెస్ మాత్రం చూడలేదు. అలా సక్సెస్ దక్కలేదు కాబట్టే, ఫ్యామిలీ లైఫ్ లోకి ఆమె ఎంటరైంది. ఆమె చివరిగా రవితేజతో కలిసి 'అమర్ అక్బర్ ఆంథోనీ''లో కనిపించింది. అది కూడా పెద్ద డిజాస్టర్ అయింది. రీఎంట్రీలో కూడా ఆమె హీరోయిన్ గానే కొనసాగాలని అనుకుంటోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.